# మాతృదేవోభవ

కోటమర్తి రాధాహిమబిందు

(గత సంచిక తరువాయి)

అంతా వన్ సైడ్ ఆర్గ్యుమెంటు. నిర్ణయం వారిదే. అంతా విని తల్లి తలాడిస్తే చాలు. అలాగే అయింది.

సాయంత్రానికి తల్లి హోండా సిటీ కారులో వృద్ధాశ్రమం పాలైంది. ఆ రాత్రి అమెరికాలో వుండే యిద్దరు కొడుకులకూ, కోడళ్లకూ ఈ విషయం తెలియజేశాడు బలరాం.

వాళ్లు ''గుడ్ ఐడియా!'' అని మెచ్చుకున్నారు. గత సంవత్సరం ఒక కొడుకు, ఈ సంవత్సరం ఒక కొడుకు, ఓ వారం రోజుల పాటు ఇండియా వచ్చి పెళ్లిళ్లు చేసుకుని వెళ్లిపోయారు.

ఆ తెల్లవారి చక్రధారి, చంద్రిక తమ 'ఫోర్డ్ ఐకాన్ కారులో పిల్లల్ని చదువుల కోసం ఊటీలో దింపి వచ్చారు.

** ** **

ఈ వృద్ధాశ్రమాలంటే మొదట్నుంచీ యిష్టం వుండేది కాదు ప్రభావతీదేవికి. ఎవ్వరూ లేనివాళ్ల సంగతి ఏమో గాని అందరూ వుండి అలా ఎందుకు వుంచాలి? అని భర్తతో వాదించేది. అనాథ పిల్లల పట్ల ఎంతో జాలి పడేది. భర్త సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసేవాడు. భర్త ఏక్సిడెంటులో చనిపోతే, గుండె పగిలేలా ఏడ్చింది. తన పిల్లలు అనాథలై పోయారంటూ కుమిలిపోయింది. తర్వాత తర్వాత తనకు తానే ధైర్యం చెప్పుకుంది. తను బ్రతికే వుంది.

వాళ్లు అనాథలెలా అవుతారు? అనుకుంది. భర్తకు వచ్చిన డబ్బుతో వాళ్లను చదివించింది. తీర్చిదిద్దింది. వాళ్లు ఈ రోజు ఇలా వున్నారంటే, తల్లిగా తన కృషి, త్యాగం ఎన్నో వున్నాయి. కానీ అవేమీ ఆలోచించక, తాను భారమైపోయాననుకుని, డబ్బు యిచ్చి మరీ తనను వదిలించుకోవటం ఏం న్యాయం?

అసలు ప్రేమలు అంటూ యిక వుండవా? తల్లి—కొడుకు, తండ్రి—కూతురు, అన్న—తమ్ముడు, అక్కా—చెల్లెలు అంటూ ముందు ముందు యిలాంటి బంధాలేవీ వుండవా? ఓన్లీ భార్యాభర్తల సంబంధాలే వుంటాయా? పక్షుల్లాగా వాళ్లకు రెక్కలు వచ్చే దాకా సాకటం, తర్వాత వదిలేయటం-ఈ సంస్కృతే నిలిచిపోతుందా?

హూ..! ఈ వృద్ధాశ్రమంలో ఈ వృద్ధుల మధ్య మిగిలిన తన జీవితం గడిచిపోవాలా? తను చనిపోయింతర్వాత యింటికి తీసికెళ్లిపోతారా? ఇంత కాజువల్‌గా ఆలోచించే వీళ్లు, ''చనిపోయిన మనిషినేం తీసికెళ్తాం-అని యిక్కడే ఆ కార్యక్రమాలేవో జరిపించండి'' అని డబ్బిచ్చి వెళ్లి పోతారా?

''అమ్మా!''

ఉలిక్కిపడింది ప్రభావతీదేవి.

''అమ్మా, నమస్కారం. నా పేరు సూర్యదేవ్. మీ ఫ్రెండ్ హైమవతిగారింట్లో వంట చేసే మనిషి శేషమ్మగారు నన్ను పంపారు.''

**జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ**


''శేషమ్మ గారు పంపారా? ఏంటి? విషయం ఏంటి?''

''శేషమ్మ గారు నాకు బాగా తెలుసు. వారు మీ గురించి చెప్పారు. నాకో అమ్మ కావాలి. మీ కోసం వచ్చాను.''

ప్రభావతీదేవి విస్తుపోయింది.

''అమ్మా. నా గురించి చెప్తాను మీకు. నేనో అనాథని. వారాలు చేసుకుని చదువుకున్నాను. ఇప్పుడు గొప్ప ఉద్యోగిని అయ్యాను. లోన్లు తీసుకుని ఓ మంచి యిల్లు కట్టుకున్నాను. ఇదంతా అయింతర్వాతనే అమ్మను వెతుక్కోవాలనుకున్నాను. ఎందుకంటే ముందే అమ్మను చూసుకుంటే, ఆమెను నేను అనుకున్న రీతిలో సరిగా చూసుకోలేనేమో అని భయం. ఆర్థికంగా కాస్త నిలదొక్కుకున్న తర్వాత అయితే, ఆమెను పువ్వుల మీద నడిపించుకోవచ్చు అని యిష్టమైన ఆలోచన. అమ్మా, మీకు యిద్దరు కొడుకులట. నిన్ననే ఈ ఆశ్రమంలో చేర్పించారట. నన్నూ ఓ కొడుకుగా భావించండి. నేనూ తల్లి ప్రేమ పొందాలని ఆశ పడుతున్నాను. ఓ తల్లిగా ఆలోచించి, ఈ అనాథ కోసం, అమ్మగా నా యింటికి రాగలరా? ఇప్పటికే కాదు, ఎప్పటికీ!''

''కొడుకు కోసం తపించే తల్లులుండటం సహజం. కానీ తల్లి కోసం తపించే కొడుకులుంటారా? అదీ ఈ రకంగా. తల్లి ప్రేమ కావాలి అంటూ ఆరాటపడుతూ.. ఆ ప్రేమ కోసం వెతుకుతూ ఓ మాతృమూర్తిని తన యింటికి ఆహ్వానించటమా? అదీ శాశ్వతంగా...''



''అమ్మా!''

సూర్యదేవ్ వైపు చూసింది ప్రభావతీ దేవి.

అతని కళ్లల్లో ఆరాటం. ఎలాంటి సమా ధానం వస్తుందో అన్న ఎదురుచూపు.

కొద్ది సేపు వాళ్లిద్దరి మధ్య ఈ విష యంలో చర్చ కొనసాగింది. చివరగా అంది ప్రభావతీదేవి, ''బాబూ, నా పేరన ఎలాంటి ఆస్తిపాస్తులూ లేవు. నా కొడుకు లకున్న ఆస్తిపాస్తులూ నావి కావు. నువ్వు ఎవ్వరూ లేని అనాథవైతే, నేను అందరూ వున్న అనాథని'' చిరునవ్వుతోనే అతనికి చెప్పేసింది.

''అమ్మా, నాకు ఎలాంటి ఆస్తులూ వద్దు. అమ్మ ప్రేమ అనే ఆస్తి కావాలి. అన్ని ఆస్తుల కన్నా అదే గొప్పది. సరే అమ్మా, మీరూ ఆలోచించుకోండి. మళ్లీ రేపొస్తాను'' అంటూ చేతులు జోడించి వెళ్లిపోయాడు సూర్యదేవ్.

ప్రభావతీదేవి యింకేం ఆలోచించ లేదు. ఆమెలోని హృదయం ఆమెకే వినిపించేట్టుగా ఏదో చెప్పింది. వెంటనే ఓ నిర్ణయానికి వచ్చేసింది.

**   **   **

ఇంటి ముందు కార్లు ఆగాయి.

గేటు పక్కనే వున్న పూల మొక్కల మధ్య కుర్చీలు వేసుకుని కూర్చుని మా ట్లాడుకుంటున్న ప్రభావతీదేవి, సూర్యదేవ్ తల తిప్పి చూశారు.

బలరాం, చక్రధర్ కార్లు దిగు తుంటే ప్రభావతీదేవి నో సారి కళ్ల నిండుగా చూసుకుని యింట్లోకి వెళ్లి పోయాడు సూర్యదేవ్.

గేటును విసురుగా తోసి లోపలికి వచ్చేశారు యిద్దరూ.

''అమ్మా, ఇదేం పని?'' పెద్ద గొంతుతో అరిచినట్లుగా అన్నాడు బలరాం.

చక్రధర్ కోపంతో ఊగిపోతున్నాడు.

''ఏం చేశాను?''

''ఏం చేశావో నీకు తెలియనట్లు మమ్మల్నే అడుగుతున్నావా? ఎంత పరు వు పోయే పని చేశావో నీకు అర్థం కావ టంలేదా?''

''పరువు పోయే పనా? ఎలా?''


''అమ్మా...!'' అరిచాడు చక్రధారి.

''అంటే వృద్ధాశ్రమంలో ఉంటే పరువు అలాగే నిలిచిపోతుందా? అది పరువు తక్కువ కాదా? అది పరువుపోయే పని కాదా?''

''పరువు పోయే పనా? ఎందుకు? అస్సలు కాదు. కొన్ని యిబ్బందులు ఉన్న ప్పుడు, యింట్లో కుదరనప్పుడు ఎంతో మంది యిలా చేస్తున్నారు. ఈ వృద్ధాశ్ర మంలో ఎలాంటివాళ్లు ఉన్నారో తెలుసా? అంతా బాగా ఉన్నవాళ్లు, ధనవంతులు. నిన్ను హీనంగా ఏ మురికి కూపంలోనో పడేయలేదే?''

''మీ దృష్టితో నేను చూడాలని లేదు గా? అయినా నేను అక్కడ వద్దనుకున్నం దుకు మీకు కొంత డబ్బు మిగులుతుం దిగా? ఇంకో రకంగా మీకు నష్టం? మీరు నన్ను వద్దనుకున్నప్పుడు నేను ఎక్కడ వుంటే మీకేంటి? ఈ విశాలప్రపంచంలో నాలాంటి తల్లులకు కావాలనుకునే కొడు కులు కొందరున్నారు. ఆ కొందరిలో సూర్యదేవ్ ఒకడు.. సూర్యా.. సూర్యా..!'' పిలిచింది ప్రభావతీదేవి.

బయటకు వచ్చి బలరాం, చక్రధర్‌లకి



విష్ చేసి చేతులు కట్టుకుని ఓ పక్కన నిల బడిపోయాడు.

''ఇతని పేరు సూర్యదేవ్. నా మూడవ కొడుకు.''

సూర్యదేవ్ చిరునవ్వుతో చూశాడు యిద్దర్నీ.

''నేను వీడి దగ్గరే వుండాలని నిర్ణయిం చుకున్నాను. ఎప్పటికీ వుంటాను కూడా. మీకు వృద్ధాశ్రమం కంటే ఈ యిల్లు కాస్త దూరం. టైమ్ ప్రకారం అనుకుంటే మీకుండే విలువైన సమయంలో ఓ పావు గంట ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుంది. ఖర్చు విషయంలో ఆలోచిస్తే యిక్కడికి రావడానికి మరి కాస్త పెట్రోల్ ఎక్కువ పడుతుంది. అమ్మను చూడాల నుకుంటే రండి. అది మీ యిష్టం.''

బలరాం, చక్రధర్ ముఖముఖాలు చూసుకుని, తల్లి వైపు ఓ సారి గుంభ నంగా చూస్తూ తలాడించి, విసురుగా వెనుదిరిగారు. కార్లు వెళ్లిపోయాయి.

''అమ్మా!'' తల్లి చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుంటూ, తల్లి పాదాల దగ్గర కూర్చుండిపోయాడు సూర్యదేవ్.

చిరునవ్వు నవ్వింది ప్రభావతీదేవి.

''థ్యాంక్సమ్మా! మెనీ మెనీ థ్యాంక్స్!''

సూర్యదేవ్ తలను వొడిలో వుంచుకుని, ప్రేమగా తల నిమురుతూ, అనిర్వచనీయ మైన ఆనందాన్ని పొందసాగింది ప్రభావ తీదేవి.

''అమ్మా..''

''ఏంటి నాన్నా?''

''థ్యాంక్సమ్మా. థ్యాంక్యూ వెరీ మచ్.''

''థ్యాంక్స్ ఎందుకు రా సూర్యా? ఎంత డబ్బు పోస్తే ఈ ప్రేమ దొరుకు తుం ది చెప్పు! ఎంత డబ్బు పెట్టి కొంటే ఈ బంధం నిలబడుతుంది చెప్పు! ఎక్కడో నువ్వు, ఎక్కడో నేను.. మనిద్దర్నీ ఒకటిగా చేర్చిన ఆ శక్తి స్వరూపిణికి మనసారా నమస్కరిం చుకుంటున్నానురా. నువ్వు నాకిచ్చిన ఈ అధికారంతోనే నీకో మంచి అమ్మాయిని చూసి పెళ్లి చేయాలను కుంటున్నాను.''

''అమ్మా..!''

''అవున్రా. ఆ అమ్మాయి కోసం ఈ రోజు నుండే నా వేట ప్రారంభం.''

''అమ్మా'' ఏదో చెప్పబోయి ఆగాడు సూర్యదేవ్.

''తెలుసు లేరా నీ కండిషను. ఆ అమ్మాయి అనాథ అయి వుండాలి. అవునా?'' నవ్వింది ప్రభావతీదేవి.

సూర్యదేవ్ మనసారా నవ్వుకు న్నాడు. అతనికి తెలియకుండానే అతని కళ్లు చెమ్మగిల్లాయి.

'దేవుడు తానే స్వయంగా అన్ని చోట్లా ఉండలేక అమ్మను సృష్టించాడంటారు, ఇందుకేనేమో! తను చెప్పకుండానే తన మనసులో కోరిక అమ్మకు తెల్సిపో యింది. అదే అమ్మంటే. ఇలా అమ్మ దొర కటం తనకెంత బలంగా ఉంది! తనలో ఎంత శక్తి వచ్చింది! కొడుకుకు ఏం కావా లో, కొడుకు మనసేంటో ప్రతి అమ్మకూ తప్పక తెలుస్తుంది. అమ్మ యింట్లోవుంది అంటే, ఓ దేవత ఇంట్లో వున్నట్లే. ఇది మాత్రం సత్యం! సత్యం!! సత్యం!!!

ఇటువంటి పెన్నిధి దొరికినందుకు మనసు ఎవరెస్ట్ ఎక్కినంత ఆనందంగా అన్పిస్తుంటే ''మాతృదేవోభవ!'' అని మన సారా అనుకుంటూ తల్లిని అనుసరిం చాడు సూర్యదేవ్.

●